పాఠశాల బిల్డింగ్‌కు నోటీస్ అంటిస్తున్న విద్యాశాఖ అధికారులు

ఐడియల్ స్కూల్ యాజమాన్యానికి నోటీసులు

- నమస్తే తెలంగాణ కథనానికి స్పందన

పెద్దపల్లి కమాన్, జూన్ 16 : జిల్లా కేంద్రంలోని సురభి కాలనీలో ఓ ఐదు అంతస్తుల బిల్డింగ్‌లో ఐడియల్ స్కూల్ పేరుతో బోర్డు పెట్టి లక్ష్య స్కూల్ పేరిట అడ్మిషన్లు తీసుకుంటున్న యాజమాన్యానికి జిల్లా విద్యాశాఖాధికారి డీ మాధవి నోటీసులు జారీ చేశారు. ఈ నెల 8న 'అనుమతి లేని స్కూల్‌లో అడ్మిషన్లు' శీర్షికన నమస్తే తెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించిన విద్యాశాఖాధికారులు సోమవారం స్కూల్ బిల్డింగ్‌కు నోటీసులు అంటించారు. పట్టణంలోని చింతలవాడలో ఉన్న ఐడియల్ స్కూల్‌ను సురభికాలనీలోని కొత్త బిల్డింగ్‌లో నడిపించేందుకు విద్యాశాఖ నుంచి (షిఫ్టింగ్ పర్మిషన్) అనుమతి లేదని, ఈ భవనంలో విద్యార్థుల నుంచి అడ్మిషన్లు తీసుకున్నా, విద్యా బోధన చేసినా స్కూల్‌ను సీజ్ చేస్తామని డీఈవో హెచ్చరించారు. అనుమతులు లేకుండా స్కూల్ నడిపిస్తూ విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటమాడుతున్న లక్ష్య యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ విభాగ్ కన్వీనర్ అజయ్, జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ డిమాండ్ చేశారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, జూన్16: పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు.అభివృద్ధి పనులపై పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులతో కలెక్టరేట్‌లో సోమవారం కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో చేపట్టిన 5 తహసీల్దార్ భవన నిర్మాణ పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలన్నారు. అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. గ్రామాల్లో చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకుందుబాటులోకి తీసుకొని రావాలన్నారు. సమావేశంలో పంచాయతీరాజ్ ఈఈ గిరీష్ బాబు, సీపీవో రవీందర్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతలకు ప్రశంసాపత్రాలు అందజేత

ప్రపంచ రక్త దాతల దినోత్సాన్ని పుర స్కరించుకొని రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అత్యధిక సార్లు రక్తదానం చేసిన దాతలకు కలెక్టరేట్‌లో జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. రక్తదాతలు సముద్రాల రాజ్ కుమార్, బెజ్జంకి నరేష్, నాగుల మల్లేషం, కొడపత్రి శివ, పెర్క శ్రీధర్ రావు, తాడిశెట్టి శ్రీకాంత్, ఈదునూరి శంకర్ , శ్రావణ్ గౌడ్, వెన్నం రవీందర్, కొండేటి రాజయ్య, కొయ్యడ శ్రీనివాస్, కడమంచి శివ, సాయి. కిశోర్ గౌడ్‌కు కలెక్టర్ ప్రశంస పత్రాలు అందించి, అభినందించారు. ఇక్కడ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కావేటి రాజగోపాల్, స్టేట్ ఎసీ మెంబర్ ఎరబాటి వెంకటేశ్వరరావు, కార్యదర్శి సాదుల వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ మెంబర్ పాంపటి శ్రీకాంత్, కంకటి శ్రీనివాస్, మీసాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మా దేహాలను వైద్య పరిశోధనలకు ఇవ్వండి

అంగీకారపత్రాలు ఇస్తున్న వృద్ధులు

- ఇదే మా చివరి కోరిక
- మరణానంతరం దేహదానానికి వృద్ధ దంపతుల అంగీకారం

కోల్‌సిటీ, జూన్ 16: 'మరణానంతరం మా దేహాలు వృథా కావడం మాకిష్టం లేదు. వైద్య విద్యార్థుల పరిశోధనలకు ఇవ్వండి. ఇదే మా చివరి కోరిక' అని గోదావరిఖని శారదానగర్‌కు చెందిన రిటైర్డ్ ప్రభుత్వోద్యోగి లైశెట్టి రాజయ్య - మధురమ్మ కోరారు. పారిశ్రామిక ప్రాంతానికి సుపరిచితులైన ఈ వృద్ధ దంపతులు సోమవారం తమ పుట్టిన రోజును వినూత్నంగా జరుపుకొన్నారు. తమ మరణానంతరం దేహాలను మెడికల్ కళాశాలకు ఇవ్వడానికి అంగీకరించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ మాజీ చైర్మన్ సోమారపు సత్యనారాయణతోపాటు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు హాజరై ఆ దంపతుల నిర్ణయాన్ని స్వాగతించి అభినందించారు. ఉపాధ్యాయుడిగా, కవిగా, పర్యావరణ వేత్తగా ఆదర్శవంతమైన జీవితం గడిపిన ఎల్ రాజయ్య దంపతులు చనిపోయాక కూడా నలుగురికి ఆదర్శంగా నిలవడానికి ఇలాంటి గొప్ప నిర్ణయం తీసుకోవడం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. అనంతరం వృద్ధ దంపతులతో కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేహదాన అభినందన పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ పెద్దపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత అనంత రాములు, జాతీయ ప్రచార కార్యదర్శి కేఎస్ వాసు, మాజీ పోలీస్‌కానిస్టేబుల్ దేవి లక్ష్మీనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

విమాన ప్రమాద మృతులకు నివాళి

పెద్దపల్లి టౌన్, జూన్16: అహ్మదాబాద్ విమాన ప్రమాద మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలోని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు నివాళులర్పించారు. కార్యక్రమంలో సభ్యులు కల్యాణ్, సత్యనారాయణ, చంద్రమౌళి, వెంకన్న, దిలీప్, ప్రసాద్, తిరుమల్, రమేశ్, లింగమూర్తి, కృష్ణ, అతీఫ్, సాబీర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు యూనిఫామ్స్ వితరణ

సుల్తానాబాద్ రూరల్,జూన్16: కదంబాపూర్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్లకు యూనిపామ్స్ వితరణ చేశారు. గ్రామానికి చెందిన గోస్కుల సదయ్య గ్రామంలోని 15మంది ఆటో డ్రైవర్లను సోమవారం స్థానిక ఆటో స్టాండ్ వద్ద శాలువాలతో సన్మానం చేసి, యూనిపామ్స్‌ను సదయ్య సొంత ఖర్చుతో కొనుగోలు చేసి వారి అందజేశారు. ఈ సందర్భంగా సదయ్య మాట్లాడుతూ. నిరుపేద కుటుంబాలకు చెందిన ఆటో డ్రైవర్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అర్థిక సహాయ

కేటీఆర్‌కు అండగా జిల్లా నేతలు

- ఏసీబీ విచారణ సందర్భంగా తెలంగాణ భవన్‌కు తరలిన గులాబీ శ్రేణులు
- కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలు చేసేదాకా ప్రశ్నిస్తామని నినదించిన నాయకులు

ఓదెల : దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు



తెలంగాణ భవన్‌లో నినాదాలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

పెద్దపల్లి, జూన్ 16(నమస్తే తెలంగాణ)/ఓదెల/ధర్మారం: 'అన్నకు అండగా మేముంటం..కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదు. ప్రతి క్షణం ప్రజల పక్షాన ఉండి ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తున్న కేటీఆర్‌కు అండగా ఉంటాం' అంటూ జిల్లా బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌కు తరలివెళ్లారు. అక్కడ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ను కలిసి నైతిక మద్దుతు తెలిపారు. జిల్లాలోని పెద్దపల్లి, మంథని, రామగుండం నియోజకవర్గాల నుంచి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, పుట్ట మధూకర్, దాసరి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేలు మాట్లాడారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని మరిచి కుతిల రాజకీయాలకు పాల్పడుతున్నదని విమర్శించారు. కాంగ్రెస్ కుట్రలు, బెదిరింపులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. మానిఫెస్టోలో పెట్టిన హమీలను అమలుచేయాలని ప్రశ్నిస్తే బీఆర్ఎస్ నాయకులను బెదిరింపులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. నోటీసులు, విచారణ పేరుతో భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తున్నారని, ప్రతి అంశాన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హమీలను నెరవేర్చే దాకా ప్రజల పక్షాన ప్రతిపక్ష హోదాలో ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. పోలీస్ హౌజింగ్ బోర్డు మాజీ చైర్మన్ కోలేటి దామోదర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్, బీఆర్ఎస్ నాయకులు జక్కు రాకేశ్, తగరం శంకర్ లాల్, ఏగోళపు శంకర్ గౌడ్, సంకేశ రవీందర్, మాచిడి రాజు గౌడ్, నారాయణదాసు మారుతి, ముత్యాల బలరాంరెడ్డి, మార్కు లక్ష్మణ్, బండారి శ్రీనివాస్, ఉప్పు రాజ్‌కుమార్, నూనెటి సంపత్, మ్యాదరబోయిన కుమార్, భిక్షపతి, శ్రీధర్‌తో పాటు వందలాది బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు హైదరాబాద్‌కు తరలివెళ్లారు.

ఓదెలలో దిష్టిబొమ్మ దహనం

ఓదెలలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌వై మండలాధ్యక్షుడు, కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేక ప్రజల దృష్టిని మళ్లించడానికి ఇలాంటి కుయుక్తులు పన్నుతున్నదని మండిపడ్డారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పోలోజు రమేశ్, మద్దెల శ్రీనివాస్, చర్లపల్లి సురేశ్‌గౌడ్, జొంగోని వెంకటేశ్‌గౌడ్, బోడకుంట నరేశ్, మణికంఠ, అరుణ్, కుమారస్వామి, అజయ్, శ్యామ్, రాజు, వినయ్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఉత్కంఠగా డివిజన్ల విభజన ప్రక్రియ

- 4 గంటల పాటు సమీక్షించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష

కోల్‌సిటీ, జూన్ 16: రామగుండం నగరపాలక సంస్థలో డివిజన్ల పునర్విభజనకు సంబంధించి ఇటీవల వెలువరించిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ (ముసాయిదా)ను ఫైనల్ చేస్తారా..? లేదంటే సవరిస్తారా..? అన్నది ఎటూ తేలడం లేదు. సోమవారం కలెక్టర్ కోయ శ్రీహర్ష రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో దాదాపు 4 గంటల పాటు అక్కడే అధికారులతో వేర్వేరుగా సమీక్షలు జరిపారు. ఈ సందర్భంగా పలువురు ఆశావహులు, రాజకీయ పార్టీల నాయకులు డివిజన్ల పునర్విభజనపై తమ అభ్యంతరాలు తెలిపేందుకు గాను కలెక్టర్‌ను కలిసేందుకు గంటల పాటు నిరీక్షించాల్సి వచ్చింది. పట్టణ ప్రణాళిక విభాగంలో కలెక్టర్ వెళ్లి అక్కడ సంబంధిత అధికారులతో చాలా సేపు చర్చించారు. మాజీ కార్పొరేటర్లు పలువురు కలెక్టర్‌ను కలిసేందుకు విఫలయత్నం చేశారు. కొందరు తమ డివిజన్లలో చాలా అవకతవకలు జరిగాయంటూ కలెక్టర్‌కు నేరుగా కలిసి విన్నవించారు. దాదాపు మెజారిటీ డివిజన్ల నుంచి చివరి గడువు వరకు 63 వరకు అభ్యంతరాలు వచ్చాయి. వాస్తవానికి మంగళవారం కలెక్టర్ రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సమావేశానికి సంబంధించి షెడ్యూల్ ఉండగా, ఎవరూ ఊహించని విధంగా ఒకరోజు ముందుగానే కార్యాలయా సందర్శించి అధికారులను ఉరుకులు పరుగులు పెట్టించారు. ప్రతి ఒక్కరి అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని అందరికి సమాన న్యాయం చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

ప్రజల అవసరాల మేరకే అభివృద్ధి పనులు

- ఎమ్మెల్యే విజయరమణారావు

సీఎం సందేశాన్ని వీక్షిస్తున్న ఎమ్మెల్యే

పెద్దపల్లి రూరల్, జూన్ 16: ప్రజల అవసరాల మేరకే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తున్నదని పెద్దపల్లి ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు అన్నారు. మండలంలోని నిట్టూరు, తుర్కలమద్దికుంటలో సోమవారం పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పేదలకు మంజూరైన లబ్ధిదారుల ఇండ్లకు ముగ్గు పోశారు. కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు. పెద్దపల్లి రూరల్ ఎస్ఐ మల్లేశం బందోబస్తు నిర్వహించారు.

రైతులకు సీఎం రేవంత్ సందేశాలు

రైతు భరోసా విషయంలో రైతులకు సీఎం రేవంత్‌రెడ్డి సందేశం వినిపించారు. ఈ మేరకు మండలంలోని రాఘవా పూర్, బ్రాహ్మణపల్లి, కొత్తపల్లి రైతు వేదికల్లో ఏర్పాట్లు చేశారు. రాఘవాపూర్ రైతు వేదికలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఈర్లస్వరూప సురేందర్, ఏవో కాంతా అలివేణి, సింగిల్ విండో చైర్మన్ మాదిరెడ్డి నర్సింహారెడ్డి, బ్రాహ్మణపల్లి రైతు వేదికలో పెద్దపల్లి ఆర్డీవో బొడ్డుల గంగయ్య, తహసీల్దార్ దండిగ రాజయ్యాదవ్, సింగిల్ విండో చైర్మన్ చింతపండు సంపత్, ఆయా క్లస్టర్ ఏఈవోలు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో ఎమ్మెల్యే

సుల్తానాబాద్‌రూరల్,జూన్16: మండలంలోని కనుకుల రైతు వేదికలో సోమవారం ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే సీహెచ్ విజయ రమణారావు హాజరై సీఎం రేవంత్ రెడ్డి సందేశాన్ని రైతులతో కలిసి వీక్షించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, తహసీల్దార్ బషీరోద్దీన్, ఏఏంసీ చైర్మన్ మినుపాల ప్రకాశ్ రావు, నాయకులు చిలుక సతీశ్, దనాయక్ దామోదర్ రావు, మీసా సత్యనారాయణ, రాంరెడ్డి, సంపత్, అంజయ్యలతో పాటు తదితరులు ఉన్నారు.

శివ లింగం వద్ద పాము ప్రత్యక్షం

సుల్తానాబాద్‌రూరల్,జూన్16: మండలంలోని భూపతిపూర్ గ్రామ పరిధిలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలోని శివలింగం వద్ద పాము ప్రత్యక్షమైంది. గంటకు పైగా అక్కడే ఉంది. పూజారి శ్రీనివాస్ రోజువారీగా ఆలయానికి పూజల కోసం ఆదివారం ఉదయం 7.30 గంటలకు వెళ్లాడు. తాళం తీసి శివలింగం ఉన్న ఆలయం లోపలికి వెళ్లిన పూజారికి శివలింగంపై పాము కనిపించడంతో ఒక్కసారి షాక్‌కు గురైయ్యాడు. వెంటనే బయటకు పరుగులు తీశాడు. ఆ సమయంలో ఏం చేయాలో తెలియాక ఆలయ ఆవరణలో ఉండి పోయాడు. పాము బయటకు రాకపోవడంతో పూజారి పక్కన ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలోకి వెళ్లి పూజలు చేసుకున్నాడు. దాదాపుగా గంటకు పైగా పాము అందులోనే ఉందని పూజారి శ్రీనివాస్ తెలిపారు. ఇలా ఎప్పుడు జరగలేదన్నారు.

విద్యుత్ ప్రమాదాల నివారణకు చర్యలు

పెద్దపల్లి, జూన్16: జిల్లాలో విద్యుత్ ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి అధికారులకు సూచించారు. ఎన్పీడీసీఎల్ పరిధిలోని 16 సర్కిళ్ల ఎస్ఈలు, డీఈలతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విద్యుత్ ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ మేరకు ఆయన మాట్లాడారు. విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న లూజు లైన్, వంగిన పోల్స్, తుప్పు పట్టిన పోల్స్, లైన్ క్రాసింగ్ , డబుల్ ఫీడింగ్ వచ్చే వాటిని గుర్తించి, మార్చాలని అందుకు తగ్గట్టుగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. లూజ్ లైన్లు, తక్కువ ఎత్తులో ప్రమాదభరితంగా డీటీఆర్‌లను గుర్తించి తమ పరిధిలోని సెక్షన్ ఆఫీసర్‌కి తెలియజేయాలని రైతులను కోరారు. విద్యుత్ సమస్య తలెత్తితే 1912 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. వీసీలో పెద్దపల్లి సర్కిల్ కార్యాలయం నుంచి ఎస్ఈ కంకటి మాధవరావు, డీఈలు తదితరులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

యైటింక్లయిన్‌కాలనీ, జూన్ 16: నిత్యం యోగా సాధన వల్ల సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటామని జీఎం బండి వెంకటయ్య అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని డివిజన్ పరిధిలోని అన్ని డిపార్టుమెంట్లు యోగా సాధన చేస్తున్నాయి. భాగంగా సోమవారం జీఎం కార్యాలయ సిబ్బందితో కలిసి యోగాసనాలు వేశారు. గుర్తింపు సంఘం కార్యదర్శి రవీందర్, ఎస్ఓటుజీఎం రాముడు, ఐఈడీ మురళీకృష్ణ డీజీఎం (ప) అరవిందరావు, డీవైపీఎం వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రామగిరి, జూన్ 16: ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్జీ-3 జీఎం కే.నాగేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో గుర్తింపు సంఘం ప్రతినిధి సంతోష్‌కుమార్, అధికారుల సంఘం అధ్యక్షుడు వెంకట రమణ, ఫైనాన్స్ ఏజీఎం శ్రీనివాసులు, ఎస్ఓటు జీఎం సయ్యనారాయణ, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్, జూన్16: కాల్వశ్రీరాంపూర్ హైస్కూల్‌లో యోగా తరగతులు నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆయూష్ డాక్టర్ నిహారిక, హెచ్ఎం సునీత, మీహెచ్ఎన్ భాగ్యలక్ష్మి, హెచ్ఈవో శ్రీనివాస్ వినీత్, ఏఎన్ఎం సరోజన, ఆశ కార్యకర్తలు మౌనిక, సరోజన, శారద తదితరులు ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కాల్వశ్రీరాంపూర్, జూన్16: మల్యాల మోడల్ స్కూల్‌లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులకు (గంటల ప్రాతిపదికన) అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అనుముల పోచయ్య సోమవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. పీజీటీ గణితం, పీజీటీ తెలుగు, పీజీటీ ఇంగ్లీష్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, దరఖాస్తులు చేసుకునే అభ్యర్థులు సంభందిత సబ్జెక్టులో పీజీతో పాటు, బీఈడి కలిగి ఉండాలన్నారు. ఈనెల 19 వరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. 21న డెమో క్లాస్, ఇంటర్వ్యూలు మల్యాల మోడల్ స్కూల్ లో ఉంటాయన్నారు. అభ్యర్థులు పూర్తి బయోడాటాతో అర్హత కలిగిన దృవపత్రాలు జిరాక్స్ కాపీ లు, పాస్‌పోర్టు సైజ్ ఫోటో లతో జతపరిచి స్వయంగా హాజరుకావాలన్నారు.

సంక్షేమాధికారులతో సమీక్ష సమావేశం

గోదావరిఖని, జూన్ 16: ఆర్జీ 1 ఏరియా లోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికుల గైర్హాజరు, సీఎంపీఎఫ్ నామినేషన్ల పెండింగ్, కారుణ్య నియామక ఉద్యోగాలు, టర్నినెట్ బెనిఫెట్స్ చేల్లింపుపై సోమవారం ఆర్జీ-1 కా ర్యాలయంలో గనుల సంక్షేమాధికారులతో పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇక్కడ సీనియర్ పీవో శ్రావణ్‌కుమార్, హన్మంతరావు, సంక్షేమ అధికారులుఉ రవీంధర్, గణేశ్, నాగరాజు, సాయి, డిప్యూటీ సూపరిడెంటెండ్ దేవాచారి, తదితరులు ఉన్నారు.

సందేహాలను నివృత్తి చేసుకోవాలి

ఎలిగేడు,జూన్ 16 : రైతులు తమ సందేహాలను నేరుగా శాస్త్రవేత్తలతో నివృత్తి చేసుకోవాలని ఎంపీడీవో, తహసీల్దార్ సూచించారు. సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దృశ్య శ్రవణ మాధ్యమం ప్రారంభించారు. ఎంపీడీవో భాస్కర్ రావు, తహసీల్దార్ యాకన్న, జిల్లా ఉద్యానవన అధికారి జగన్మోహన్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ గోపు విజయభాస్కర్‌రెడ్డి, ఏవో ఉమాపతి, ఉద్యానవన అధికారి మహేశ్, ఏపీఎం సుధాకర్, ఏఈవోలు సురేష్,గణేష్, శరణ్య, రైతులు పాల్గొన్నారు.

ఆర్జీ-3లో సీబీఎస్ఈ అమలు చేయాలి

రామగిరి, జూన్ 16: సింగరేణి ఆర్జీ-3 ఏరియాలో కార్మికుల పిల్లల భవితవ్యం దృష్ట్యా సీబీఎస్ఈ సిలబస్‌తో కూడిన సింగరేణి పాఠశాలను ఏర్పాటు చేయాలని జిల్లా మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్, బీజేపీ సెంటినరీకాలనీ పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్, నాయకులు మేరుగు శ్రీకాంత్, నాగరాజులు డిమాండ్ చేశారు. పాఠశాలలో కనీస వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా అధికారులు కావాలనే పట్టించుకోవడం లేదన్నారు.

క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

ఎలిగేడు,జూన్ 16 : తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలల్లో నాలుగో తరగతిలో ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో నరేంద్రాచారి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. మండల స్థాయిలో అర్హత పోటీలు ఈ నెల 18న ఉదయం 10 గంటల నుంచి ఎలిగేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఉంటాయని తెలిపారు. 01 సెప్టెంబర్ 2016 నుంచి 31ఆగస్ట్ 2017 మధ్యలో జన్మించిన వారై ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థుల ఎంపిక మూడంచెల విధానంలో ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు.

కండక్టర్ లేకుండనే బస్సు ప్రయాణం

గోదావరిఖని,జూన్ 16: గోదావరిఖని నుంచి కరీంనగర్‌కు వెళ్లే ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సు కండక్టర్ లేకుండానే ప్రయాణికులను గమ్య స్థలానికి చేరుకున్నారు. వివరాల్లోకి వెళ్లితే సోమవారం ఉదయం 11గంటల సమయంలో కరీంనగర్ నుంచి బయలుదేరిన ఎక్స్‌ప్రెస్స్ బస్సు స్థానిక గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్‌కు విచ్చేసింది. బస్సులో సగానికి పైగా ప్రయాణికులు లేకుండా బస్సు కండక్టర్ లేకుండా, టిక్కెట్లు తీసుకోకుండానే బయలుదేరింది. దీంతో ప్రయాణికులు టిక్కెట్ ఎవరిస్తారని డ్రైవర్‌ను ప్రశ్నించారు. దీంతో డ్రైవర్ కొంత దూరం వెళ్లిన బస్సును తిరిగి బస్టాండ్‌కు తరలించారు. బస్సులో కండక్టర్ లేడని గమనించుకుండా బస్సును తీసుకువెళ్లడంపై ఏబీవీపీ కరీంనగర్ జిల్లా విభాగ్ హాస్టల్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్ కండక్టర్ లేకండా బస్సు బయలుదేరుపై డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

పర్సనల్ అధికారిని కలిసిన టీబీజీకేఎస్

యైటింక్లయిన్ కాలనీ, జూన్ 16: ఆర్జీ-2 పర్సనల్ డీజీఎంగా బాధ్యతలు చేపట్టిన అరవింద్ రావును టీబీజీకేఎస్ నాయకులు సోమవారం కలిశారు. ఆయనకు ఇక్కడ సంఘం ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, కేంద్ర నాయకులు చెరుకు ప్రభాకర్ రెడ్డి, సత్యం, అబ్బు శ్రీనివాస్‌రెడ్డి, బేతి చంద్రయ్య, ముసుగుల అనిల్‌రెడ్డి, సురేదర్, హమీద్, రవితేజ, దాసరి శ్రీనివాస్, వెంకటేశ్,కమలాకర్, మహేందర్, అశోక్, రమేష్ తదిరతులున్నారు.

యంత్రాల పని గంటలు పెంచాలి

యైటింక్లయిన్‌కాలనీ, జూన్ 16 : యంత్రాల పని గంటలు పెంచుతూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని జీఎం బండి వెంకటయ్య సూచించారు. సోమవారం 4.41కోట్ల వ్యయంతో కొనుగోలు చేసిన 75టన్నుల సామర్థ్యం కలిగిన క్రేన్‌ను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో గుర్తింపు సంఘం కార్యదర్శి రవీందర్, ఎస్ఓటుజీఎం రాముడు, ప్రాజెక్టు అధికారి ఉదయ్ హరిజన్, మేనేజర్ భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి రైతు వేదికలో రైతునేస్తం

జ్యోతినగర్, జూన్ 6: ఎన్టీపీసీ మేడిపల్లి రైతువేదికలో సోమవారం తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో రాజేంద్రనగర్ వ్యవసాయ శాస్త్రవేత్తల వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం ప్రారంభించిన రైతు ముఖాముఖి కార్యక్రమం సోమవారం జరిగింది. రైతులకు సంబంధించిన రుణమాఫీ, సన్నవడ్ల బోనస్ పంపిణీ, వానకాలంలో పెట్టుబడి సాయం పంపిణీపై పేర్కొన్నారు. ఇక్కడ మండల వ్యవసాయ అధికారి కె ప్రకాశ్, విస్తరణ అధికారి కే శ్రీకాంత్, రైతులు ఉన్నారు.

జీఎంకు అధికారుల సంఘం వినతి

యైటింక్లయిన్ కాలనీ, జూన్ 16: ఆర్జీ2 ఏరియా అధికారుల సంఘం ఆధ్వర్యంలో పలు సమస్యలపై జీఎం వెంకటయ్యకు సోమవారం వినతి పత్రం అందజేశారు. సమస్యల పరిష్కారంలో యాజమాన్యం జాప్యంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సంఘం అధ్యక్షులు రాముడు, సెక్రెటరీ సంజీవ్‌కుమార్, ఉపాధ్యక్షులు నరేశ్, జనార్ధన్, రామకృష్ణ, నితిన్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

7 ఎల్ ఈపీ గని మృతులకు ఘన నివాళులు

యైటింక్లయిన్‌కాలనీ, జూన్ 16 : ఆర్జీ-2 పరిధిలోని 7ఎల్ ఈపీ గని ప్రమాదంలో మృతి చెందిన కార్మికులకు కార్మిక సంఘాలు ఘన నివాళులర్పించాయి. సోమవారం గని సమీపంలో మృతవీరుల స్థూపం వద్ద వివిధ కార్మిక సంఘాల నాయకులు, మృతుల కుటుంబ సభ్యులు నివా